# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్ సంపుటి : 2 సంచిక : 190 ఆదివారం 18 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5



**విలేకరులు కావలెను**


తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209


### 17వేల కోట్లతో రుణ మాఫీ

## పూర్తి అవుతుందా?

- రుణమాఫీకి ఎగనామం పెట్టి ఎదురుదాడి చేస్తారా
- సిఎం రేవంత్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ విమర్శలు



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహార శైలి దొంగే దొంగ అన్నట్లుగా ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీకి ఎగనామం పెట్టి మొత్తం రుణమాఫీ చేసినట్లు ఫోజులు కొడుతున్నారని మండిపడ్డారు. 'పాక్షికంగా చేసిన.. తప్పైంది అని క్షమాపణ చెప్పు. నోరు బిగ్గరగా చేసినంత మాత్రాన నిన్ను బీఆర్ఎస్ వదిలి పెట్టదు. కేబినెట్‌లో

మిగతా 2లో...

## రుణమాఫీ జరగలేదని

# రోడ్డెక్కిన రైతన్నలు

## ఖమ్మం కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : : కాంగ్రెస్ సర్కార్ చేసిన రూ.2 లక్షల రుణమాఫీ తమకు కాలేదని రాష్ట్రవ్యాప్తంగా పలు గ్రామాల్లో రైతులు శనివారం

మిగతా 2లో

## బీసీ కావడం వల్లే సీఎంపై కుట్ర.. డీకే ఫైర్



బెంగళూరు, (ఆగష్టు 17) : మైసూరు నగర అభివృద్ధి ప్రాధికార సంస్థ కుంభకోణంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ అనుమతి ఇవ్వడంపై ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మండిపడ్డారు. ఈ కేసును చట్టబద్ధంగా తాము ఎదుర్కొంటామని, అందుకు అవసరమైన సన్నాహకాలు చేశామని చెప్పారు. సిద్ధరామయ్యకు బాసటగా కాంగ్రెస్ పార్టీ, అధిష్ఠానం, యావత్ రాష్ట్రం, మంత్రివర్గం నిలబడుతుందని అన్నారు. గవర్నర్ నిర్ణయం వెలువెడిన వెంటనే హోం మంత్రి జి.పరమేశ్వర, సీనియర్ మంత్రి కృష్ణ బైరెగౌడతో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. "మేము సిద్ధరామయ్యకు అండగా ఉంటాం. చట్టపరంగా, రాజకీయంగా కూడా పోరాడతాం. సీఎంకు వ్యతిరేకంగా ఇచ్చిన నోటీసు, అనుమతులు పూర్తిగా

మిగతా 2లో...



### ముడా స్కాం చిక్కుల్లో సీఎం

## ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి


మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్కాం కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రస్తుతం ఇబ్బందుల్లో పడ్డారు. ఆయనను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్ ఆమోదం తెలిపారు. దీంతో

2లో

## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న భారత ఉప రాష్ట్రపతి

- ఘన స్వాగతం పలికిన ఆనం రామ నారాయణరెడ్డి





రేణిగుంట,(ఆగష్టు17) :నేటి శనివారంఉదయం రేణిగుంట విమానాశ్రయానికి 9.35 గం.లకు చేరుకున్న భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ దంపతులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మినిస్టర్ ఇన్ వెయిటింగ్‌గా నామినేట్ చేయబడిన దేవాదాయ ధర్మాదాయ శాఖామా త్యులు ఆనం రామ నారాయణరెడ్డి ఘన స్వాగతం పలికారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, ఐజీ రాజీవ్ కుమార్‌మీనా, డిఐజీ షిమోషి బాజ్ పాయ్, ఎస్.పి సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య,

2లో



## రుణం తీరలే బతుకు మారలే

### ట్విట్టర్ వేదికగా కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసానికి పాల్పడుతోందని కేటీఆర్ పదే పదే విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. తాజాగా ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. రుణం తీరలే, రైతు బతుకు మారలే.. ! స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్బీసీ) లెక్క రూ. 49,500 కోట్లు. కేబినెట్ భేటీలో చెప్పింది రూ. 31 వేల కోట్లు బ్జడెట్లో కేటాయించింది. రూ. 26 వేల కోట్లు 3 విడతల వారీగా కలిపి ఇచ్చింది రూ. 17933

2లో

## 2029లో రాహుల్ గాంధీ ప్రధాని కావడాన్ని ఎవ్వరూ ఆపలేరు..



సూర్యాపేట, తెలంగాణ ముచ్చట్లు : 2029 పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడాన్ని ఎవ్వరూ ఆపలేరని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నేత కష్టపడి పని చేసి ఆ దిశగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయాల్సిన బాధ్యత సోషల్ మీడియా సోల్జర్స్‌పై ఉందని ఆయన చెప్పారు. తాను ఇప్పుడే సోషల్ మీడియా గురించి నేర్చుకుంటున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు.

**ప్రధాని మోడీని అడ్డుకున్నాం..**

ఈ తరంలో ప్రజలకు చేరువైయేందుకు సోషల్ మీడియా బలమైన సాధనం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ మీడియా సంస్థలను మూసివేశారని, కానీ సోషల్ మీడియాని ఆపలేకపోయారన్నారు. ఆ మాధ్యమం ద్వారానే కాంగ్రెస్ ప్రచారం చేసి బీజేపీ సీట్లు తగ్గేలా చేయగలిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. 2029ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడానికి దీన్నే ప్రధాన మాధ్యమంగా వాడుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

**టికెట్ కష్టమే..!**

2లో



## చీకటి జీవోలతో దోచుకున్న ఘనులు

### బిఆర్ఎస్‌పై మండిపడ్డ ఎంపి చామల

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే రుణ మాఫీ చేశామని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ఎందుకు రుణమాఫీ చేయలేదని ప్రశ్నించారు. 2018లో మరోసారి రుణమాఫీ మాట ఇచ్చి మర్చిపోయారని విమర్శించారు. 2023 వరకు రైతులు వారికి గుర్తురాలేదని చెప్పారు.

2లో



## బీజేపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఖుష్బూ?

చెన్నై, (ఆగష్టు 17) : బీజేపీ రాష్ట్ర కార్యాచరణ అధ్యక్షురాలిగా ఆ పార్టీ జాతీయ కమిటీ సభ్యురాలు, ప్రముఖ సినీ నటి ఖుష్బూ నియమితులయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. దీనిపై ఇప్పటికే తమపార్టీ అధిష్టానం తగిన నిర్ణయం తీసుకుందని, త్వరలోనే ప్రకటన వస్తుందని బీజేపీ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న అన్నామలై ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ రాజకీయ శాస్త్రాన్ని అభ్యసించేందుకు వచ్చే నెల లండన్ వెళ్తున్నారు. ఆరునెలల పాటు ఆయన లండన్‌లోనే వుంటారు. ఈ విషయమై అన్నామలై మాట్లాడుతూ తాను లండన్ వెళ్ళినా రాష్ట్ర అధ్యక్షపదవిలోనే కొనసాగుతానని, తన స్థానంలో కొత్తవారిని పార్టీ అధిష్టానం నియమించే ఆస్కారమే లేదని స్పష్టం చేశారు. అయితే ఆరు నెలలపాటు

మిగతా 2లో...

# సంపాదకీయం

## కోటా తీర్పును తక్షణమే సమీక్షించాలి

భారత స్వాతంత్రోద్యమానికి సమాంతరంగా డాక్టర్ అంబేద్కర్ నిర్వహించిన సామాజికోద్యమ ఫలితంగా వచ్చిన ఎస్సీ రిజర్వేషన్లు ఇప్పుడు అంతర్గత వివాదంలో చిక్కుకున్నాయి. రాజ్యాంగ మౌలికస్వరూపాన్ని మార్చకూడదన్న 1973 కేశవానంద భారతి కేసు తీర్పులో రాజ్యసంక్షేమం కూడా ఒక ప్రధాన అంశం. ఈ సందర్భంలో వర్గీకరణ పేరిట ఏబీసీడీ అనే అడ్డకోతకు, క్రిమీలేయర్ అనే నిలువుకోతకు గురి చేస్తూ సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడాన్ని వీరంతా నిరసిస్తున్నారు. చరిత్రాత్మక రిజర్వేషన్లను సంక్షేమ పథకాల్లా పరిగణించడం రాజ్యాంగ స్ఫూర్తిని అవమానించడమేనని అంబేద్కరీయవాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశ విదేశాల్లో ఏ భారతీయుడు సాధించనన్ని డిగ్రీలు సాధించిన అంబేద్కర్‌ని ఆయన మరణం వరకు అంటరానితనం వెంటాడిన సంగతిని గుర్తు చేస్తున్నారు. రాజ్యాంగ రచనాసంఘం అధ్యక్షుడైన అంబేద్కర్‌ని ఇప్పటికీ జాతినేతగా కాకుండా దళితనేతగా వివక్ష చూపడాన్ని ఖండిస్తున్నారు. జాతీయ కాంగ్రెస్ రాజకీయాల నుంచి ఉపప్రధానిగా ఎదిగిన బాబూజగజ్జీవన్‌రామ్ కూడా కులవివక్ష ఎదుర్కొన్న విషయాన్ని ఆయన కుమార్తె, మాజీ లోక్‌సభ స్పీకర్ మీరాకుమార్ బహిరంగంగా అనేక సమావేశాల్లో ప్రకటించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఎన్నికల ముందుగానే ఎన్డీఏ మద్దతు ప్రకటించింది. అధికారం చేజిక్కిన రెండు నెలల్లోనే ఈ తీర్పు వెలువడటం రిజర్వేషన్ల స్ఫూర్తిని రాజకీయంగా మంటగలపడమేననే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రిజర్వేషన్ల మీద నిర్ణయం తీసుకునే హక్కు ఒక్క భారత పార్లమెంటుకే వుందని గతంలో సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గుర్తు చేసుకుంటున్నారు. అధికారంలో వున్న రాజకీయపార్టీల ఎజెండాలకు అనుగుణంగా తీర్పులు వెలువడటాన్ని నిరసిస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు కేవలం వర్గీకరణ చేయడానికి రాష్ట్రాలకు అధికారాన్ని ఇచ్చిన సంగతిని మరచి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఆర్డినెన్స్ తీసుకొస్తామని, ఇప్పటివరకు వచ్చిన ఉద్యోగప్రకటనల్లో కూడా అమలు చేస్తామని అసెంబ్లీలోనే ఆడంబరంగా ప్రకటించారు. ఇంకా జరగాల్సిన రాజ్యాంగ ప్రక్రియ చాలానే వుంది. అయినా కాంగ్రెస్ ముఖ్యమంత్రి కంగారు పడటం తెలంగాణ మాదిగేతర అంబేద్కరీయ సంఘాలు ఖండించాయి. వర్గీకరణ విషయంలో అందరూ ఆలోచనతో అడుగులు వేసి అంబేద్కర్ సామాజిక ఉద్యమాన్ని కాపాడవలసి వుందని జాతీయస్థాయి నాయకుల్లో కదలిక వచ్చింది. సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తితో సహా ఈ కేసును పరిశీలించిన ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనంలో జస్టిస్ బేలా త్రివేది వర్గీకరణ తీర్పు మీద అసమ్మతి తెలియజేశారు. 341 అధికరణ మీద మిగతా ఆరుగురు న్యాయమూర్తుల వివరణ సరికాదన్నారు. 2004లో ఈవీ చిన్నయ్యకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మధ్య నడిచిన కేసులో సర్వోన్నత న్యాయస్థానం ఎస్సీ రిజర్వేషన్ల స్వరూపాన్ని మార్చడానికి పార్లమెంటుకు మాత్రమే హక్కుందని తెలియజేసిన సంగతిని గుర్తు చేశారు. ఈ వర్గీకరణను అనుమతించే తీర్పు సమయంలోనే, మరో ప్రమాదాన్ని కూడా ఎస్సీ వర్గాలకు ఉద్దేశిం చిన రిజర్వేషన్ ప్రయోజనాల నుంచి 'క్రీమీలేయర్'ని మినహాయించాల్సిన అవసరాన్ని సుప్రీంకోర్టు వ్యక్తం చేసింది. ఈ తీర్పులో జస్టిస్ బీఆర్ గవాయ్ ఈ అభిప్రాయాన్ని చాలా బలంగా చెప్పారు. మండల్ కమిషన్ సిఫార్సులతో వచ్చిన ఓబీసీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ ఇప్పటికే అమల్లో వుంది. ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేటుపరం అయిపోతున్న నేపథ్యంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగి ప్రయోజనం ఏమిటని దళిత సామాజికవేత్తలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. పదోన్నతుల్లో రిజర్వేషన్లు మీద నిరంతరం ప్రభుత్వాల అభిప్రాయాలు మారిపోతున్నాయి. ఇంతవరకు ఎస్సీలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా సుస్థిర స్థానం దక్కనేలేదు. ఈ విషయాన్ని ప్రశ్నిస్తున్నవారి మీద నలువైపుల నుంచి దాడులు జరుగుతూనే వున్నాయి. అంతేగాక ఎస్సీ కులాల నుంచి రాజ్యాధికారానికి పోటీ పడుతున్న ఉపకులాలను అణచివేయడానికి వర్గీకరణను ఒక ఆయుధంగా పాలకపక్షాలు గట్టిగా పట్టుకున్నాయి. ఈ పరిశీలన నుంచే దళిత నాయకులు వర్గీకరణ మీద తీర్పును కుట్రగా భావించవలసి వచ్చింది. ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు తీర్పును దళితుల రాజ్యాధికార పయనం మీద జరుగుతున్న కుట్రగా దళితనేతలు పేర్కొంటున్నారు. అందుకే ఈ తీర్పును సమీక్షించవలసి వుందంటున్నారు. వెంటనే ఆంధ్రప్రదేశ్ మాలమహాసభ నాయకుడు మల్లెల వెంకటరావు (35466/2024) సుప్రీంకోర్టులో సమీక్ష కోసం కేసు నమోదు చేశారు. మిగతా సంఘాలు ఇప్పటికే సమీక్ష కోసం పిటీషన్లు వేశారు.

## బస్సు కిందకు దూసుకెళ్లిన స్కూల్ ఆటో

వెలికితీశారు. క్షతగాత్రులను నాచారంలోని ఓ ప్రవైవేటు దవాఖానకు తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో సాత్విక మరణించింది. ఆటో డ్రైవర్ ఎల్లయ్య పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించామన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రుణం తీరలే బతుకు మారలే

కోట్లు. ఒకే విడతలో రెండు లక్షల రైతు రుణమాఫీపై ప్రశ్నిస్తే దాడులు .. నిలదీస్తే బెదిరింపులు. అయినా తగ్గేదే లేదు.. నిగ్గదీసి అడుగుతాం.. నిజాలే చెపుతాం. కాంగ్రెస్ డొల్ల మాటల గుట్టు విప్పుతూనే ఉంటాం' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## 2029లో రాహుల్ గాంధీ ప్రధాని కావడాన్ని ఎవ్వరూ ఆపలేరు..

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే వాళ్లకు పార్టీలో సరైన ప్రాధాన్యత ఉంటుందని మంత్రి అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకు ఒక సోషల్ మీడియా సోల్జర్‌ని నియమించాలని నేతలకు పిలుపునిచ్చారు. ఇందుకు కాంగ్రెస్ మండల, గ్రామ శాఖల అధ్యక్షులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మహిళలు, మహిళా సంఘాల సభ్యులను సోషల్ మీడియాలో యాక్టివ్ చేయించాలని చెప్పారు. సోషల్ మీడియాపై నాలెడ్జ్ లేకుంటే నేతలకు పార్టీ టికెట్ ఇవ్వడం కష్టమే అని మంత్రి అన్నారు.

చురుగ్గా ప్రచారం చేయండి..

కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో తాము చేస్తున్న అభివృద్ధి పనులు ప్రచారం చేయడంలో వెనకపడినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. అభివృద్ధిలో రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలం ఎంత చురుగ్గా ఉన్నామో అదే విధంగా సోషల్ మీడియాలో వాటిని ప్రచారం చేయడంలో స్థానిక నేతలు అంతే చురుగ్గా ఉండాలని మంత్రి ఆదేశించారు. కోదాడు, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో ఏ ఒక్క ఎకరం ఎండిపోవడానికి వీల్లేదని, అందుకు ప్రతి లిఫ్ట్‌కు మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## చీకటి జీవోలతో దోచుకున్న ఘనులు

భారాస హయాంలో మిరిచ్చిన రుణమాఫీ వడ్డీలకు కూడా సరిపోలేదు. రాజీనామా చేయాలని హరీశ్‌రావును అడిగితే నాటకాలాడుతున్నారు. తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ప్రజలకు మీరు మంచి చేసి ఉంటే ఎన్నికల్లో భారాసను ఎందుకు ఓడించారు? మీ ప్రభుత్వంలో చీకటి జీవోలిచ్చి ఎంత కొల్లగొట్టారో తెలుసుకునేందుకే మాకు నెల రోజులు పట్టిందని చామల కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు.

## రుణమాఫీ జరగలేదని రోడ్డెక్కిన రైతన్నలు

నిరసనలు తెలిపారు. రుణమాఫీ జరగలేదని రోడ్లపై ముళ్ల కంచెలు వేసి నిరసనకు దిగారు. ఆదిలాబాద్ – జైనథ్ మండల కేంద్రంలో రుణమాఫీ జరగలేదని, రుణమాఫీపై స్పష్టమైన హామీ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. వారికి బీఆర్ఎస్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్ మద్దతుగా నిలిచారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులపట్ల కక్షపూరిత వైఖరితో వ్యవహరిస్తున్నారని ఆయన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని అనిల్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ ధర్నాతో జాతీయ రహదారిపై వందల సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కాగా.. రుణమాఫీ జరగలేదని ఖమ్మంలో కూడా నిరసనలు కొనసాగాయి. తమకు కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని పలువురు రైతులు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట నిరసనలకు దిగారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. సాంకేతిక కారణాలతో కొందరు రైతులకు రుణాలు మాఫీ కాలేదని.. వారంతా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. 100 శాతం రుణాలు మాఫీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. కొన్ని కారణాలతో పలువురు రైతులకు రుణాలు మాఫీ కాకపోయినా.. వారి ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు.

## హైకోర్టు న్యాయమూర్తి ని కలిసిన పోలీస్ కమిషనర్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి కె. శరత్ ని పోలీసు కమిషనర్ సునీల్ దత్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నగరంలోని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ న్యాయమూర్తి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

## ముడా స్కాం చిక్కుల్లో సీఎం.. ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి

ఆయనపై కేసు నమోదు చేయనున్నారు. ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అయితే భూ కేటాయింపుల్లో సీఎం సిద్ధరామయ్య అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలున్నాయి. అంతేకాదు ఈ కేసులో గవర్నర్ ఇటీవల ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు షోకాజ్ నోటీసు పంపించారు.

కేసు నమోదు

సిద్ధరామయ్యపై ఆర్‌టీఐ కార్యకర్త టీజే అబ్రహం కేసు దాఖలు చేశారు. అవినీతి నిరోధక చట్టం కింద సీఎంపై విచారణకు అనుమతి ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు. ఆ క్రమంలో సీఎంను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి ఇవ్వాలని కోరారు. ఆయన ఆమోదం లేకుండా సీఎంపై కేసు పెట్టలేమని అందుకే అవినీతి నిరోధక చట్టం కింద సీఎంపై కేసు నమోదు చేయాలని అబ్రహం గవర్నర్‌ను డిమాండ్ చేశారు. సిద్ధరామయ్య, ఆయన భార్య, కుమారుడు, ముడా కమిషనర్‌పై కూడా కేసు నమోదు చేయాలని అబ్రహం తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ముడా కుంభకోణంలో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వస్తున్నాయి. ఈ కుంభకోణంలో సిద్ధరామయ్య దంపతులు లబ్ధి పొందారని తెలుస్తోంది.

## బీసీ కావడం వల్లే సీఎంపై కుట్ర.. డీకే ఫైర్

చట్టవిరుద్ధం. ప్రభుత్వాన్ని రెండోసారి నడుపుతున్న సిద్ధరామయ్య వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తి కావడం వల్లే ఈ కుట్ర జరుగుతోందని చాలా స్పష్టంగా తెలుస్తోంది" అని డీకే శివకుమార్ అన్నారు. ఆగస్టు 1న తాము క్యాబినెట్ సమావేశం నిర్వహించి, గవర్నర్ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరామని, ఫిర్యాదులో ఎలాంటి మెరిట్ లేదని, ఫిర్యాదును తోసిపుచ్చడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు. సిద్ధరామయ్య సారథ్యంలోని పటిష్ట ప్రభుత్వాన్ని అస్థిరపరచేందుకు గవర్నర్ కార్యాలయాన్ని బీజేపీ ఒక సాధనంగా ఉపయోగించు కుంటోందని ఆరోపించారు. ఇది చాలా దుర దృష్టకరమని అన్నారు.

రాజీనామా ప్రసక్తే లేదు..

"మా సీఎం ఎలాంటి ఒత్తిళ్లకు లొంగరు. రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదు. ఆయన పదవిలో కొనసాగుతారు. మేమంతా ఐక్యంగా ఉన్నాం. పార్టీ మొత్తం ఆయన వెంటే ఉంది. ఆయన పదవీకాలంలో ఎలాంటి తప్పూ చేయలేదు. ఈ వ్యవహారాన్ని మేము చట్టబద్ధంగానే ఎదుర్కొంటాం. దేశంలోని చట్టాల పట్ల మాకు పూర్తి విశ్వాసం ఉంది. మా ప్రభుత్వాన్ని రక్షించుకుంటాం" అని డీకే ధీమా వ్యక్తం చేశారు. కాగా, గవర్నర్ అనుసరించిన విధానం పూర్తిగా చట్టవిరుద్ధమని మంత్రి కృష్ణ బైరేగౌడ అన్నారు. ఈడీ, డీసీఎంతో సీఎంపై తప్పుడు కేసు బనాయించాలని చూశారని, ఇప్పుడు గవర్నర్ కార్యాలయాన్ని ఉపయోగించుకుం టున్నారని అన్నారు. ఇది సీఎంపై, కర్ణాటక ప్రజలపై జరుపుతున్న దాడి అని ఆయన ఆక్షేపించారు.

## బీజేపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఖుష్బూ?

రాష్ట్రానికి దూరంగా ఉన్నా నాయకులతో తరచూ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ పార్టీ కార్యాకలాపాలను కొనసాగిస్తానని ఆయన ప్రకటించారు. కానీ ఆయన్ని అధ్యక్ష పదవి నుంచి తొలగించాలంటూ పలువురు సీనియర్లు అధిష్టానాన్ని ఆశ్రయించారు. ఆ మేరకు తెలంగాణా మాజీ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్, పార్టీ జాతీయ మహిళా కమిటీ కార్యదర్శి వానతి శ్రీనివాసన్, శాసనసభ్యుడు నయినార్ నాగేంద్రన్‌లో ఎవరో ఒకరిని ఈ పదవి వరించనుందని విస్త్రత ప్రచారం జరుగుతోంది. అయితే అలాంటిదేమీ లేదని ఢిల్లీ వర్గాలు స్పష్టతనిచ్చాయి. అన్నామలై గైర్హాజరీలో కార్యకలాపాలు నిరాటంకంగా సాగేందుకు బీజేపీ అధిష్టానం ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించింది. అన్ని వర్గాలను కలుపుకుపోయే వ్యక్తిని వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించాలని బీజేపీ జాతీయ కమిటీ నిర్ణయించినట్లు తెలిసింది.

ఆ మేరకు ఖుష్బూను ఎన్నుకుందని తెలుస్తోంది. రాష్ట్రంలో జరుగనున్న స్థానిక సంస్థల, సహకార సంఘాల ఎన్నికల వ్యూహరచన రూపొందించే బాధ్యతను, సభ్యత్వ ముమ్మర కార్యక్ర మాల నిర్వహణ కూడా కార్యాచరణ అధ్యక్షురాలికే అప్పగించాలని అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం.

## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న భారత ఉప రాష్ట్రపతి జగదీప్ దన్కర్ దంపతులు

ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా. శిరీష తదితర అధికారులు ప్రజాప్రతినిధులు భారత ఉప రాష్ట్రపతి దంపతులకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం భారత ఉప రాష్ట్రపతి నెల్లూరు జిల్లాలోని అక్షర విద్యాలయ క్యాంపస్ మరియు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం మరియు స్వర్ణ భారత ట్రస్ట్ 23వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనుటకు 9.58 గం.లకు హెలికాప్టర్‌లో బయల్దేరి వెళ్ళారు. వీరి వెంట మంత్రి వర్యులు ఆనం రామ నారాయణరెడ్డి మినిస్టర్ ఇన్ వెయిటింగ్ హొదాలో ఉప రాష్ట్రపతి వెంట హెలికాప్టర్‌లో బయల్దేరి వెళ్ళారు.

## 17వేల కోట్లతో రుణ మాఫీ పూర్తి అవుతుందా?

31వేల కోట్లు అన్నారు. బ్జడెట్‌లో రూ. 26వేల కోట్లు పెట్టారు. తీరా రూ. 17933 కోట్లు మాత్రమే ఇచ్చి 22లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు. రూ. 14వేల కోట్లు కోత పెట్టి రుణమాఫీ పూర్తి అయ్యింది అంటున్నారు. సీఎం నీది నోరా? మోరా? రైతుల సంఖ్య 47లక్షలు అని చెప్పి 22లక్షల మంది రైతులకు మాత్రమే చేశారు. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదు. ఇంకా సిగ్గులేకుండా రుణ మాఫీ చేశామని సంకలు గుద్దుకుంటున్నరని అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు. తాము 17వేల కోట్లతో లక్ష రుణమాఫీ చేస్తే 36లక్షల మంది రైతులకు రుణ మాఫీ జరిగిందన్నారు. కాంగ్రెస్ 17వేల కోట్లతో రుణ మాఫీ పూర్తిగా ఎలా అవుతుందని మాజీమంత్రి ప్రశ్నించారు. రేవంత్ ఎక్కడకు చెబితే అక్కడకు వస్తా.. ప్లేస్ నువ్వే డిసైడ్ చెయ్.. సంపూర్ణ రుణమాఫీ అయిందో? లేదో? రైతులనే అడుగుదాం? నీ చరిత్ర ఏందో నా చరిత్ర ఏందో ప్రజలకు తెలుసు. మాట తప్పే చరిత్ర నీది? కొడంగల్‌లో ఓడితే రాజీనా మా చేస్తా అని చెప్పి మాట తప్పింది నువ్వు తెలంగాణ కోసం మాట మీద నిలబడి రాజీనామా చేసిన చరిత్ర నాది. ఆరు గ్యారంటీలు, రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని చెప్పిన.. కానీ రుణమాఫీ కూడా సంపూర్ణంగా కాలేదు. రేవంత్ రెడ్డి ఎనిమిది నెలల ప్రయాణం మోసం. రైతు బంధు ఎగ్గొట్టి రుణమాఫీ కూడా పూర్తిగా చేయలేదు. రుణమాఫీ పై శ్వేత పత్రం విడుదల చేయండి రుణాలు తీసుకున్న మొత్తం రైతుల సంఖ్య ఎంత, రుణమాఫీ అయిన రైతుల సంఖ్య ఎంతనో పూర్తి వివరాలు బయట పెట్టాలిరేవంత్ పరిపాలనలో ఎలాప్ రేవంత్ తొండిలో తోపు బూతులు తిట్టడంలో టాప్.. రుణమాఫీ చేయనందుకు రాజీనామా చేయాల్సింది నువ్వే.. సిగ్గులేకుండా నన్ను రాజీనామా చేయమంటు న్నారు' అంటూ విరుచుకుపడ్డారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల మీద ఒట్టేసి చెప్పారని.. చివరకు దేవుళ్ళను కూడా మోసం చేశారన్నారు. ఆ పాపం ఊరికే పోదన్నారు. రేవంత్ పాపం ప్రజలకు శాపం కావద్దని తానే ఆ దేవుళ్ళ వద్దకు వెళతానన్నారు. పాపత్ముని క్షమించు, మా ప్రజలను హానీ చేయొద్దని దేవుళ్ల వద్దకు వెళ్లి మొక్కుకుంటా. సీఎం నన్ను బాడి షేమింగ్ చేస్తున్నారు. అది విజ్ఞతేనా?.. ప్రశ్నించే వాళ్లు చావాలని కోరుకుంటు న్నారు. రేపు చంపడానికి కూడా వెనకాడరని అనుమానం ఉంది. అయినా మేం భయపడడం. నన్ను ప్రశ్నించే నైతిక అర్హత రేవంత్ రెడ్డికి లేదు. నువ్వు తప్పు చేసి మమ్మల్ని ప్రశ్నిస్తున్నావ్. త్వరలోనే రైతుల పక్షాన బీఆర్ఎస్ కార్యాచరణ ప్రకటిస్తుంది అని వెల్లడించారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేయలేదని నేను ప్రశ్నించా. ఆగస్టు 15లోపు చేస్తానని మరో తేదీ చెప్పునవ్. ఆగస్టు 15వరకు కూడా పూర్తి చేయలేదు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు



# అర్హులైన రైతులకు అందని రుణమాఫీ

### -మాజీ జిల్లా రైతుబంధు నాయకులు మంకెన రమేష్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** అర్హులైన అందరికీ రైతు రుణ మాఫీ జరగలేదని మాజీ జిల్లా రైతుబంధు నాయకులు మంకెన రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మంకెన రమేష్ మాట్లాడుతూ రెండు లక్షల లోపు అర్హత ఉన్న రైతులకు కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదని వారు అన్నారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వ మాయ మాటలతో మభ్య పెట్టే విధంగా పరిపాలన సాగిస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ అందాలని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ధర్నాలో రాస్తారోకోలు చేస్తామని వారు అన్నారు.


# జిల్లాలలో పోడు పట్టాలు ఇచ్చిన రైతుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం

### - వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



భాగ్యనగరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి తెలంగాణ రాష్ట్ర మంత్రులు అన్ని జిల్లాల కలెక్టర్ల తో , శాసనసభ్యులతో పోడు భూముల సమస్యపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పోడు పట్టాలు ఇచ్చిన రైతుల సమస్యలు ఇచ్చిన రైతుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని ఇచ్చిన పట్టా భూములకు హద్దులు చూపించాలని కలెక్టర్లను సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి. వనపర్తి జిల్లాలో 419 దరఖాస్తులు ఆమోదించి 474 ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు.

# ఏసీపీ రమణ మూర్తికి శుభాకాంక్షలు తెలిపిన అడ్వకేట్ సాధిక్



**ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్ పొందిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్ వి రమణ మూర్తి ని సమ్మాన్ ఎన్జీవో సొసైటీ ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీ అభివృద్ధి న్యాయ్ వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# డాక్టర్ హత్యకు నిరసనగా స్మార్ట్ కిడ్జ్ చిన్నారుల ర్యాలీ

### - కొవ్వొత్తులతో డాక్టర్ మోమితకు ఘన నివాళి.
### -బ్యాడ్ టచ్, గుడ్ టచ్ లపై అవగాహన కల్పించాలి... చింతనిప్పు కృష్ణచైతన్య








**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** పశ్చిమ బెంగాల్లో పీజీ మెడిసిన్ విద్యార్థి డాక్టర్ మోమితాను అత్యాచారం చేసి క్రూరంగా హత్య చేసిన సంఘటనకు నిరసనగా శనివారం స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు నగరవీధులలో నిరసన ర్యాలీ నిర్వహించారు. దోషులను కఠినంగా శిక్షించాలని , డాక్టర్ల వృత్తి గౌరవం పెంచాలని, డాక్టర్లకు రక్షణ కల్పించాలని , జస్టిస్ ఫర్ మోమిత నినాదాలతో ఉన్న ప్లకార్డులు చేత పట్టుకొని పాఠశాల చిన్నారులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అమ్మాయిలు, అబ్బాయిలకు బ్యాడ్ టచ్ గుడ్ టచ్ లపై అవగాహన పెంచాలని ప్రత్యేక ప్లకార్డ్స్ ప్రదర్శించారు. పాఠశాల మెయిన్ గేట్ నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ నగరంలోని పలు ప్రాంతాల ద్వారా నిర్వహించి తిరిగి పాఠశాలకు చేరుకుంది. తొలుత హత్యాకాండ కు గురైన డాక్టర్ మోమిత చిత్రపటం వద్ద పాఠశాల చిన్నారులు కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో డాక్టర్ మోమితపై జరిగిన హత్యాకాండ హేయమైన చర్య అని పేర్కొన్నారు. డాక్టర్లకు సంపూర్ణ రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు బ్యాడ్ టచ్ గుడ్ టచ్ లపై అవగాహన ప్రతినిత్యం కల్పించాలని కోరారు. అమ్మాయిలు ,అబ్బాయిలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై ప్రత్యేకంగా వివరించాలని తెలియజేశారు. చిన్నప్పటి నుంచే తల్లిదండ్రులు తమ పిల్లలను అన్ని సామాజిక అంశాలపై అవగాహన పెంచేలా , నైతిక విలువలు పెంపొందేలా కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో భక్తుల కోరిక మేరకు ఆగస్టు 18 మరియు 19వ తేదీలలో శ్రీస్వామివారి స్పర్శదర్శనానికి అవకాశం



**శ్రీశైలం, తెలంగాణ ముచ్చట్లు :** శ్రావణమాసోత్సవాల లో భక్తులరద్దీకారణంగా ఆగస్టు 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అనగా 5 రోజులపాటు శ్రీస్వామివారి స్పర్శదర్శ నాన్నిపూర్తిగా నిలుపుదల చేసి అలంకార దర్శనానికి మాత్రమే అవకాశం కల్పించాలని గతంలో నిర్ణయించడం జరిగింది. తదనుగుణంగా గత మూడు రోజులుగా ( 15.08.2024 నుండి 17.08.2024 వరకు) భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతోంది. కాగా భక్తుల కోరిక మేరకు రేపు (18.08.2024) మరియు మరుసటి రోజు (19.08.2024) శ్రీస్వామివారి స్పర్శదర్శనాన్ని కూడా కల్పించాలని నిర్ణయించబడింది. ఈ రెండు రోజులు నిర్దిష్ట సమయాలలో నాలుగు విడతలుగా శ్రీస్వామివారి స్పర్శదర్శనం కల్పించబడుతుంది. మొదటి విడతలో ఉదయం గం. 6. 45 నుంచి గం. 8.30 వరకు, రెండవ విడతలో మధ్యాహ్నం గం.12.00ల నుంచి మధ్యాహ్నం గం.1.30 వరకు, మూడవ విడతలో రాత్రి గం.8.00 నుంచి గం.9.00ల వరకు, తిరిగి చివరి విడతగా రాత్రి గం.10.00ల నుంచి గం.11,30ల వరకు భక్తులకు శ్రీస్వామివారి స్పర్శదర్శనం కల్పించబడుతుంది. ప్రస్తుతం అమలులో ఉన్నట్లుగానే భక్తులు స్వామివార్ల స్పర్శదర్శనం కెట్లను కేవలం ఆన్లైన్ ద్వారా మాత్రమే పొందవలసి ఉంటుంది. ఈ స్పర్శదర్శనం టికెట్లను లభ్యతను బట్టి గంట ముందు వరకు కూడా పొందవచ్చు. దేవస్థానం అధికారిక వెబ్ సైట్ www.srisailadevasthanam.org ద్వారా ఈ టికెట్లను పొందవలసి ఉంటుంది. కావున భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా తెలియజేయుచున్నాము. గతంలో నిర్ణయించినట్టుగానే ఈ రెండు రోజుల లో(18.08.2024 మరియు19.08.2024) శ్రీస్వామివారి గర్భాలయ ఆర్జితఅభిషేకాలు, సామూహిక అభిషేకాలు మరియు ఆర్జిత కుంకుమార్చనలకు అవకాశం ఉండదు.




# ఈ నెల 21న పొంగులేటి ఉచిత కోచింగ్ క్యాంప్ ప్రారంభం

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగ అభ్యర్థులను రానున్న పోటీపరీక్షలకు సన్నద్ధం చేసే ఉద్దేశ్యంతో రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న పొంగులేటి శ్రీనన్న ఉచిత కోచింగ్ క్యాంప్ ను ఈ నెల 21న బుధవారం ప్రారంభిస్తున్నట్లు.. పొంగులేటి కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉచిత కోచింగ్ క్యాంప్ కు సంబంధించిన గోడపత్రికను.. క్యాంపు కార్యాలయంలో రైట్ ఛాయిస్ చైర్మన్ మెండెం కిరణ్ తో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం బైపాస్ రోడ్ లో ఉన్న రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఆగస్ట్ 21న ఉదయం 9గంటలకు మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా కోచింగ్ క్యాంప్ ప్రారంభమౌతుందని ఆయన తెలియజేశారు. ఇంకా పేరు నమోదు చేసుకోని అభ్యర్థులు ఎవరైనా ఉంటే 8985096699 ఫోన్ నెంబర్ కు వాట్సప్ లో తమ పేరు, ఫోన్ నెంబర్, గ్రామం, మండలం వివరాలను నమోదు చేసుకోవాలని దయాకర్ రెడ్డి కోరారు.

# నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి

### - జమాఅతె ఇస్లామీ హింద్ మహిళ శాఖ



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** కోల్ కతా లో వైద్య నిపుణురాలును, ఉత్తరాఖండ్ లో నర్స్ దారుణంగా చంపి, అత్యాచారం చేయడాన్ని జమాఅతె ఇస్లామీ హింద్ మహిళ శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ హేయమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని జమాఅతె ఇస్లామీ హింద్ ఖిల్లా శాఖ అధ్యక్షురాలు అస్ఫియా అంజుమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేసి నిష్పక్షపాతంగా న్యాయ విచారణ చేసి నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని తద్వారా మహిళలకు మెడికల్ కాలేజీ విద్యార్థినిలకు దేశ ప్రజలకు ధైర్యాన్ని భరోసాని కల్పించాలని అలాగే మహిళలపై జరుగుతున్న హింసను నిరోధించడానికి సమగ్ర రక్షిత చట్టాలను ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వైద్యురాలి హత్య ఉదంతంపై నిరసన ర్యాలీ

**ముదినేపల్లి, తెలంగాణ ముచ్చట్లు :** కలకత్తాలో ప్రభుత్వ వైద్యురాలి పై సామూహిక అత్యాచారం హత్య గావించిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని ముదినేపల్లి పిహెచ్సి వైద్య సిబ్బంది నోటికి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ పురవీధుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యరాలు శాంతిశ్రీ , శ్వేత మాట్లాడుతూ ఒక పథకం ప్రకారము దండగులు దుశ్చర్యకు పాల్పడ్డారని దీనిపై చర్యలు కంటి తుడుపుగానే ఉన్నాయని వాస్తవ దోషులను కాపాడ్డే ప్రయత్నాలు జరుగుతున్నాయేమో అని అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది , ఏఎన్ఎంలు , ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించాలి

## -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ సీఈఓ కార్యాలయం నుంచి అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి ఓటరు జాబితా సవరణ- 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా సవరణ -2025 కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా నమోదు ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేయాలని, నవంబర్ 28, 2024 వరకు సదరు జాబితా పై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించాలని, రెండు శనివారాలు, ఆదివారాలు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని, డిసెంబర్ 24, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, జనవరి 6, 2025 న తుది ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18, 2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ, ఓటరు ధృవీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయాలని అన్నారు. అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 28 వరకు జనవరి 1, 2025 ప్రామాణికంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ముసాయిదా జాబితాని రూపొందించాలని అన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. మరణించిన ఓటర్ల వివరాలను, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఓటర్ జాబితా నుంచి ఫారం 7 ద్వారా తొలగించాలని అన్నారు. 1500 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేయాలని, అవసరమైన చోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని, అదేవిధంగా ఓటర్ కార్డు పై ఉన్న పొరపాట్లు పరిష్కరించాలని కలెక్టర్ లకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 79 వేల 822 ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సీఈఓ ఆదేశించారు. ఓటరు నమోదుకు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రకారం కార్యాచరణ చేసి, ఓటరు జాబితా సవరణ పూర్తి చేస్తామన్నారు. ప్రణాళికాబద్ధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు పొందేలా చర్యలు చేపడతామన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఖాళీగా ఉన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్/వైరా ఆర్వో, నేలకొండపల్లి తహసీల్దార్/ఇఆర్వో ఖాళీల విషయమై సిఇఓ కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మండలాల వారిగా దరఖాస్తులను సోమవారం సాయంత్రం లోగా ఆన్లైన్ లో బిఎల్ఓ క్షేత్ర పరిశీలనకు పుష్ చేయాలన్నారు. రోజువారి దరఖాస్తుల పరిష్కార ప్రగతిని సమర్పించాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఎన్నికల విభాగ డిటి అన్సారీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుచున్న విద్యార్థుల అభ్యున్నతి కోసం "స్వీకారం"






ఒంగోలుబ్యూరో, తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుచున్న విద్యార్థుల అభ్యున్నతి కోసం "స్వీకారం" పేరుతో ఒక బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కన్ఫెరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లాలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కార్యక్రమం అమలులో భాగంగా సంబంధిత శాఖల అధికారులు, వివిధ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో సమావేశం కావడం జరిగింది. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పేద వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుచున్నదని, సామాజిక భాద్యతతో కార్పొరేట్ సంస్థలు కూడా తమ వంతు సహకారం అందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లా లోని సాంఘిక సంక్షేమ వసతి గృహములలో చదువుచున్న విద్యార్థుల అభ్యున్నతి కోసం "స్వీకారం" పేరుతో ఒక బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సామాజికం భాద్యతతో ముందుకు వచ్చి సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పించేందుకు సాంఘీక సంక్షేమ హాస్టళ్లను దత్తత తీసుకోవాలని ఈ సందర్భంగా కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను జిల్లా కలెక్టర్ కోరారు. మంచి వాతావరణంలో అణగారిన వర్గాల పిల్లలకు సంక్షేమ వసతిగృహములలో మెరుగైన విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వీకారం కార్యక్రమం ద్వారా ఎవరైనా ఏదైనా సాంఘిక సంక్షేమ వసతిగృహములను దత్తత తీసుకొని విద్యార్థులకు అవసరమైన కిటికీలకు మెష్లు బిగించడం, మరుగుదొడ్లు మరియు బాత్రూమ్లు మరమ్మతులు, తాగునీటి కోసం ఆర్.ఓ. ప్లాంట్లు బిగించడం, భూగర్భ జలాల వినియోగానికి మోటార్లు బిగించడం, ఫ్లోరింగ్, సీలింగ్ ఫ్యాన్ల సరఫరా, లైటింగ్ సౌకర్యాలు మెరుగుపరచడం, సాంఘిక సంక్షేమ వసతిగృహములలో పచ్చదనం పెంపొందించడం, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ సరఫరా, రన్నింగ్ వాటర్ కనెక్షన్ మొదలైన ప్రాథమిక సౌకర్యాలను అందించవచ్చునని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం భవిష్యత్తు తరం ప్రభావితమవుతుంది మరియు నైతికతతో పెరుగుతుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని 41 ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని, సామాజిక భాధ్యతతో కార్పొరేట్ సంస్థలు ముందుకు వచ్చి సాంఘీక సంక్షేమ హాస్టళ్లను దత్తత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ శ్రీ లక్ష్మా నాయక్, మైన్స్ డీడీ శ్రీ జగన్నాధ రావు, జిల్లా బి.సి. వెల్ఫేర్ అధికారి శ్రీమతి అంజన, జిల్లాలోని వివిధ గ్రానైట్ పరిశ్రమల యజమానులు, ప్రతినిధులు, హెచ్చరీస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ గా ఉండాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా



ఒంగోలుబ్యూరో, తెలంగాణ ముచ్చట్లు : 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ గా ఉండాలన్నదే కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాల లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో భాగంగా రానున్న 5 సంవత్సరాల కాలంలో ఏడాదికి 15 శాతం వృద్ధి సాధించే దిశగా జిల్లా ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని కన్ఫెరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో వికసిత్ ఆంధ్రా-2047, జిల్లా యాక్షన్ ప్లాన్ 2024-29 పై జిల్లా అధికారులతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా 2047 నాటికి వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రానున్న 5 సంవత్సరాల కాలంలో ఏడాదికి 15 శాతం వృద్ధి సాధించే దిశగా జిల్లా ప్రణాళికను సిద్ధం చేయడంతో పాటు అందుకనుగుణంగా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాల్సి ఉందన్నారు. నీతిఆయోగ్ సహాయ సహకారంతో నిర్ధేశిత లక్ష్యాలను నిర్ణయించుకొని అన్ని ప్రాథమిక రంగాల్లో అభివృద్ధికి 100 రోజులు, సంవత్సర ప్రణాళికలను తయారు చేయడమైనదని తెలిపారు. అదే విధంగా వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రానున్న 5 సంవత్సరాల కాలంలో ఏడాదికి 15 శాతం వృద్ధి సాధించే దిశగా లక్ష్యాలను ఏర్పరచుకొని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రణాళికలు తయారుచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జిడిపిని వృద్ధి చేసుకునేందుకు వ్యవసాయ,ఉద్యాన అనుబంధ, పారిశ్రామిక, ఆక్వా, తదితర రంగాల ద్వారా మెండైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఉద్యాన పంటల విస్తరణ దిశగా రైతులను ప్రోత్సహిస్తే మరింత జిడిపి వృద్ధి చెందుతుందని, అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో పెద్ద పరిశ్రమల ఏర్పాటుకు అనువైన పరిస్థితులు ఉన్న దృష్ట్యా అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని చిన్నతరహా పరిశ్రమలను పెద్ద క్లస్టర్ గా అనుసంధానం చేసి వారికి అవసరమైన రుణ సౌకర్యాలు కల్పించే దిశగా అలోచనలు చేయాలన్నారు. పర్యాటక రంగ అభివృద్ధి పై దృష్టి సారించి అందుకనుగుణంగా పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే దిశగా ప్రత్యేక రూట్ మ్యాప్ ను రూపొందించాలన్నారు ప్రాథమిక అవసరాలైన తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, విద్య నిర్వహణలో వృద్ధి సాధించేలా లక్ష్యంగా పనిచేయాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ, గిడ్డంగుల నిర్వహణ, పునరుత్పాదక ఇందన వనరులు, వాణిజ్య పరంగా పర్యాటకాభివృద్ధి, వంటి నేపధ్య రంగాల్లో మండలాల భౌగోళిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా లక్ష్యాలను మండలాల వారీగా అధికారులు ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యం, ఐసిడిఎస్ శాఖలు కలిసి పనిచేస్తే ఆయా రంగాల్లో మరిన్ని మంచి ఫలితాలను సాధించవచ్చన్నారు. తొలుత జిల్లా యాక్షన్ ప్లాన్ 2024-29 సంబంధించి తీసుకోవల్సిన అంశాలపై జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి వెంకటేశ్వర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు వివరించారు. ఈ వర్క్ షాప్ లో జడ్పి సిఈఓ మాధురి, డి.ఆర్.డి.ఎ పిడి శ్రీమతి వసుంధర, పశు సంవర్ధక శాఖ జెడి డా. బేబి రాణి, జిల్లా ఉపాధికల్పన అధికారి బరద్వాజ్, వ్యవసాయ శాఖ జెడి శ్రీ శ్రీనివాస రావు, ఆర్. డబ్ల్యూ.ఎస్. ఎస్ ఈ మర్దన్ అలి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఒంగోలు సబ్ డివిజన్ డిఎస్పీ




ప్రకాశం జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : సాధారణ బదిలీలో భాగంగా ప్రకాశం జిల్లాకు బదిలీపై వచ్చిన నూతన ఒంగోలు సబ్ డివిజన్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు శనివారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్‌ని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. 1991 సంవత్సరం సబ్ ఇన్స్పెక్టర్ గా పోలీస్ శాఖ లోకి ప్రవేశించి పదోన్నతులు పొంది వివిధ విభాగాల్లో పనిచేసి ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ నుండి బదిలీల్లో భాగంగా ఒంగోలు సబ్ డివిజనల్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఒంగోలు సబ్ డివిజన్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీకి ఎస్పీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సబ్- డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, చట్ట వ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాల కట్టడి మరియు ఇతర అంశాలపై నిర్వహించాల్సిన విధులు, బాధ్యతల పట్ల జిల్లా ఎస్పీ పలు సూచనలు తెలియజేశారు.

# జిల్లాలో బాల కార్మికుల నిర్మూలనకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

ఒంగోలుబ్యూరో, తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలో బాల కార్మికుల నిర్మూలనకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన పై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలో బాల కార్మికులు అనేది లేకుండా చేయడానికి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి ప్రకాశం జిల్లాను బాల కార్మికుల రహితగా చేయాలన్నారు. ఎక్కడైనా బాల పనిచేస్తుంటే వారిని ఆ పని నుండి విముక్తులు చేసి వారిని పాఠశాలలో చేర్పిం చాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. డ్రైవ్ నిర్వ హించి బాల కార్మికుల ను విముక్తి కలిగించిన వారు అందరూ బడికి వెల్లుతున్నారా లేదా అని మళ్ళీ ఒక్కసారి సంబందిత అధికారులు పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ ఉప కమీషనర్ గాయత్రి దేవి, జిల్లా విద్యా శాఖాధికారి శ్రీమతి సుభద్ర, పిల్లల సంరక్షణ అధికారి దినేష్ కుమార్, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ శ్రీ ఆర్ సునీల్ కుమార్, కార్మిక శాఖ సహాయ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణభారత్ ట్రస్ట్ 23 ఏళ్ళ సేవా ప్రస్థానం అంకెలు కాదు, స్ఫూర్తిదాయక గమనం

- నెల్లూరు వెంకటాచలంలో స్వర్ణభారత్ ట్రస్ట్ 23 ఏళ్ళ సేవా ప్రస్థాన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపరాష్ట్రపతి
- చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రశంస
- కార్యక్రమంలో భాగంగా ముప్పవరపు వెంకయ్యనాయుడు గారి జీవన ప్రస్థాన ఛాయా చిత్ర ఆంగ్ల గ్రంథం ఆవిష్కరణ














**నెల్లూరు తెలంగాణ ముచ్చట్లు :** : స్వర్ణభారత్ ట్రస్ట్ 23 ఏళ్ళ ప్రస్థానం అంటే అంకెలు కాదని, స్ఫూర్తి దాయక గమనమని, భారతదేశ గౌరవ ఉపరాష్ట్రపతి శ్రీ జగదీప్ ధన్ ఖడ్ పేర్కొన్నారు. స్వర్ణభారత్ ట్రస్ట్ 23వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ముందుగా అక్షర విద్యాలయాన్ని సందర్శించారు. అక్కడి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి వారిని అభినందించారు. అనంతరం అక్షర విద్యాలయం ఆవరణలోని సోమా నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడి శిక్షణార్థులతో ముచ్చటించి, నైపుణ్య కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత స్వర్ణభారత్ ట్రస్ట్ కు విచ్చేసిన ఆయన ట్రస్ట్ ఆవరణలో నూతనంగా నిర్మించిన అడ్మిన్ బిల్డింగ్ ను ప్రారంభించారు. అనంతరం ట్రస్ట్ ఆవరణలో మొక్కను నాటారు. స్వర్ణభారత్ ట్రస్ట్ – భగవాన్ మహావీర్ వికలాంగ్ సహాయ సమితి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న జైపూర్ ఫుట్ ఉచిత శిబిరాన్ని సందర్శించి కొందరికి కృత్రిమ అవయవాలను అందజేశారు. అనంతరం ట్రస్ట్ ఆవరణలో ఉన్న దంత వైద్యశాల, సాధారణ వైద్యశాలలను సందర్శించి వారి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ముప్పవరపు వెంకయ్య నాయుడు జీవన ప్రస్థాన ఛాయా చిత్ర ఆంగ్ల గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి శ్రీ జగదీప్ ధన్ ఖడ్ మాట్లాడుతూ వెంకయ్యనాయుడు ఆలోచనలు మహోన్నతమైనవని పేర్కొన్నారు. వారు తమ జీవితాన్ని దేశం కోసం అంకితం చేశారని, అలాంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారని పేర్కొన్నారు. వారి హృదయం ఎప్పుడూ గ్రామీణ ప్రాంతాలతో మమేకమై ఉందని, దానికి వారి మానసపుత్రికగా ఈ ట్రస్ట్ ఓ ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. వారికి ప్రతి అడుగులో సహకరిస్తున్న శ్రీ మతి ఉషమ్మ గారు వారి విజయాల వెనుక ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి దీపా వెంకట్ ను అభినందించిన ఆయన, ప్రభుత్వ సహకారం లేకుండా 23 ఏళ్ళ పాటు ట్రస్ట్ ను ఓ మహాయజ్ఞంలా నిర్వహించారని, దానికి ఎంతో నిబద్ధత కావాలని పేర్కొన్నారు. ముప్పవరపు వెంకయ్య నాయుడు మాట్లాడుతూ స్వర్ణభారత్ ట్రస్ట్ 23వ వార్షికోత్సవం అందరి పండుగ అని పేర్కొన్నారు. 23 ఏళ్ళ క్రితం మిత్రుల సహకారంతో ప్రారంభమైన ఈ సంస్థ లక్ష మందికి పైగా నైపుణ్య శిక్షణను అందించామని తెలిపారు. విద్య, నైపుణ్య శిక్షణతో పాటు మన భాష, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవటానికి స్వర్ణభారత్ ట్రస్ట్ నిబద్ధతో పని చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు నవీన పద్ధతులను అందిపుచ్చుకుని సాధికారతతో తల ఎత్తుకుని నిలబడటం తమ కలగా అభివర్ణించిన ఆయన, మహిళలు సైతం అదే సాధికారతతో తల ఎత్తుకు నిలబడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి, పూర్వ ఉపరాష్ట్రపతి దంపతులతో పాటు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దులు నజీర్ దంపతులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, పార్లమెంట్ సభ్యులు బీదా మస్తాన్ రావు,వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శాసన సభ్యులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, స్వర్ణభారత్ ట్రస్ట్ చైర్మన్ మరియు శాసనసభ్యులు శ్రీ కామినేని శ్రీనివాస్, ట్రస్టీలు సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఒక్క ఫోన్ కాల్ చేయండి చాలు..

- ప్రజలకి అందుబాటులో ఉంటా
- మీ కోసమే డివిజన్‌లో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేశాం
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం...
- 10వ డివిజన్ ప్రజల ఆదరణ, ఆప్యాయత మరువలేను
- దశల వారీగా డివిజన్ అభివృద్ధి చేస్తాం
- మంత్రి డాక్టర్ నారాయణ కుమార్తె పొంగూరు షరిణి
- డివిజన్‌లో మహాలక్ష్మి అమ్మవారిని దర్శించి మొక్కులు తీర్చుకున్న షరిణి
- పొంగూరుకు ఘన స్వాగతం పలికిన ప్రజలు







**నెల్లూరుబ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :** సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని...ముఖ్యంగా ఎన్నికల సమయంలో 10 డివిజన్ ప్రజలు చూపిన ఆదరణ, ఆప్యాయత మరువలేనిదని...రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు షరిణి అన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని 10 డివిజన్, బాబూ గిరిజన కాలనీ సెంటరు వద్ద గల మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఆమె మొక్కులు చెల్లించుకొని...అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆమెకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పొంగూరు షరిణి మాట్లాడుతూ10 డివిజన్ ప్రజలు నన్ను తమ సొంత కుటుంబ సభ్యురాలు భావించి ఆదరించారని... వారి అభిమానానికి సదా రుణపడి ఉంటానని చెప్పారు. 10 డివిజన్ ఎన్నికల ప్రచారంలో మా తండ్రి గెలుపు కోసం చేసిన మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో చేసిన మొక్కులు తీర్చుకుంటున్నానని చెప్పారు. ఈ డివిజన్ అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు ఎదురు కాకూడదని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నానని తెలిపారు. డివిజన్‌లోని ప్రజలకి ఏ సమస్యలున్నా...తనకు ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలని...అందుబాటులో ఉంటానని...మీ పరిష్కార కోసమే డివిజన్‌లో టీడీపీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ముఖ్యంగా డివిజన్‌లోని పేదలకు అందుబాటులో ఉండేలా అన్న క్యాంటీన్ ను ప్రారంభించామన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గంను రాష్ట్రానికే రోల్ మోడల్ గా మార్చేందుకు మునిసిపల్ శాఖామాత్యులు పొంగూరు నారాయణ ఎంతో శ్రమిస్తున్నారన్నారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా రూపు దాల్చుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలగు యువత జిల్లా అధ్యక్షులు కాకర్ల తిరుమల నాయుడు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా పర్యటనకు విచ్చేసిన ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం











**నెల్లూరుబ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :** **ఆగస్టు 17 :** నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు విచ్చేసిన గౌరవ భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ దంపతులకు నెల్లూరు పోలీస్ కవాతు మైదానంలో గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు ఘన స్వాగతం పలికారు. శనివారం సరిగ్గా ఉదయం 10:36 నిముషాలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా నెల్లూరు పోలీస్ కవాతు మైదానంనకు విచ్చేసిన ఉపరాష్ట్రపతి దంపతుల కు స్వాగత%శీ% పలికిన వారిలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, జాయింట్ కలెక్టర్ కార్తిక్, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు, ఆర్ డి ఓ శీనా నాయక్ ఉన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా దార్శనికత అవసరం

- ప్రతి శాఖా స్పష్టమైన ఆలోచనలతో కార్యాచరణ ప్రణాళిక (2024-29) రూపొందించాలి
- వికసిత్ ఆంధ్రా-2047- జిల్లా దార్శనికత, కార్యాచరణ ప్రణాళిక వర్క్‌షాప్‌లో కలెక్టర్ సృజన



ఎన్‌టీఆర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలు, గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా దార్శనికత-కార్యాచరణ ప్రణాళిక (2024-29) రూపకల్పనకు ప్రతి శాఖా ప్రగతికి సంబంధించి స్పష్టమైన ఆలోచనలతో ప్రణాళికను రూపొందించి ఈ నెల 31లోగా సీపీవో కార్యాలయానికి అందజేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సూచించారు. శుక్రవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వికసిత్ ఆంధ్రా-2047కు సంబంధించి తక్షణ కర్తవ్యంగా జిల్లా దార్శనికత-కార్యాచరణ ప్రణాళిక (2024-29) రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ సృజన నేతృత్వంలో అన్ని శాఖల అధికారులకు వర్క్‌షాప్ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ చిన్న పని చేయడానికైనా సరైన దార్శనికత, ప్రణాళిక ఉంటేనే ఆ పని విజయవంతమవుతుందని.. అదే విధంగా వివిధ శాఖలు వచ్చే అయిదేళ్లలో గణనీయ పురోగతి సాధించేందుకు అనుసరించే ప్రణాళికను రూపొందించేందుకు చిత్తశుద్ధితో, నిబద్ధతతో కృషిచేయాలని సూచించారు. ప్రతి శాఖా తమ భాగస్వామ్య పక్షాలతో నాణ్యమైన సంప్రదింపులు జరిపి, కీలక అంశాలను నమోదు చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు పటిష్ట సమన్వయం, భాగస్వామ్యంతో తమ శాఖలకు చెందిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. పేదరిక నిర్మూలనబీ సాంఘిక, భౌతిక మౌలిక వసతుల అభివృద్ధిబీ జీవన సౌలభ్యం, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాల పెంపు, అత్యంత నాణ్యమైన సేవలు, టెక్ అనుసంధాన ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ గవర్నెన్స్ తదితర అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నందున వీటిని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఏటా 15 శాతం వృద్ధి లక్ష్యానికి అనుగుణంగా శాఖల వారీగా వృద్ధి చోదక శక్తులను గుర్తించాలని, నిపుణులు, ముఖ్య సంస్థల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధి తద్వారా రాష్ట్రం, దేశ సమగ్రాభివృద్ధిలో అధికారులు కీలక భాగస్వాములు కావాలని కలెక్టర్ సృజన ఈ సందర్భంగా సూచించారు. జిల్లా ప్రణాళిక రూపకల్పనకు సంబంధించి నోడల్ అధికారులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సీపీవో వై.శ్రీలత, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి ఎ.సుధాకర్, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్ తమకు కేటాయించిన శాఖలకు సంబంధించి జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేశారు. 2024-29 కాలానికి గాను వృద్ధి, స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) పరంగా సాధించాల్సిన లక్ష్యాలు, స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జీడీడీపీ), తలసరి ఆదాయం, జిల్లా ఆర్థిక స్వరూపం, శాఖల వారీగా బలాలు తదితరాలను వివరిస్తూ సరైన విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు సూచనలు చేశారు. సమావేశంలో పౌరసరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. మహేశ్వర రావు, కేఆర్ ఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయి, డ్వామా పీడీ జె.సునీత, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, విజయవాడ నగర పాలకసంస్థ అదనపు కమిషనర్ కేవీ సత్యవతి, డీఎంహెచ్‌ఓ డా. ఎం.సుహాసిని, డీఈవో యు.వి.సుబ్బారావు, డీపీవో ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా పవిత్ర సంగమం ప్రాంతాన్ని తీర్చిదిద్దుతాం

- దసరా ఉత్సవాల నాటికి పవిత్ర సంగమం వద్ద నవ హారతులు సిద్ధం చేస్తున్నాం - జిల్లా కలెక్టర్ డా. జి. సృజన





ఎన్‌టీఆర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా పవిత్ర సంగమం ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి దసరా ఉత్సవాల నాటికి నవ హారతులకు సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన తెలిపారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని పవిత్ర సంగమం వద్ద కృష్ణా, గోదావరిలకు నవ హారతులను ఇచ్చేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించేందుకు శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. సృజన సంబంధిత శాఖాల అధికారులతో కలిసి పవిత్ర సంగమం ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పవిత్ర సంగమం వద్ద నవ హారతుల కార్యక్రమాన్ని పునరుద్ధరించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆలోచన అనుగుణంగా పవిత్ర సంగమం ప్రాంతాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పవిత్ర సంగమం ప్రాంతం అభివృద్ధి చేయడానికి అన్ని శాఖల సహకారం తీసుకుంటున్నామన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయ అధికారులు, ఇరిగేషన్, సీఆర్డీఏ, ఆర్ అండ్ బి, ట్రాన్స్ కో, పోలీస్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో అభివృద్ధి పనులను దసరా నాటికి పూర్తి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఇబ్రహింపట్నం నుండి పవిత్ర సంగమం వరకు సుమారు 1.7 కి.లో మీటర్ల ప్రధాన రహదారిని అభివృద్ధి చేయడంతో భవిష్యత్‌లో రోడ్డు దెబ్బతినకుండా కాలవగట్లను పటిష్ట పరిచేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శానిటేషన్, భక్తుల భద్రత వంటి అంశాలపై ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. పవిత్ర సంగమం ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు పవిత్ర సంగమం ప్రాంతాన్ని సందర్శించే విధంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నవ హారతుల సమయంలో భక్తుల్లో ఆధ్యాత్మిక భావం పెంపొందేలా వాఖ్యాత, భక్తి గీతాలు ఏర్పాటు చేయడం, విద్యుద్దీపాలంకరణలు చేయడం, పోలీసుల పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఉండేలా ముందస్తు ప్రణాళికలతో చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ జి. సృజన తెలిపారు. పవిత్ర సంగమం ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ నిధి మీనా, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారావు, దేవస్థానం ఎఇ ఎల్. రమ, కొండపల్లి మునిసిపల్ కమీషనర్ బి. రమ్యకీర్తన, సిఆర్‌డిఏ సిఇ శివప్రసాద్‌రాజు, ఏపి టూరిజం జియం పి. నాగేశ్వరరావు, ఇబ్రహీంపట్నం తహాశీల్థార్ వై వెంకటేశ్వర్లు, యంపిడివో రామకృష్ణ నాయక్, ఏపిసిపిడిసిఎల్ ఇఇ జి.బి.శ్రీనివాసరావు, ఆర్‌అండ్‌బి ఎస్ ఇ వి.కె. విజయశ్రీ, మత్స్యశాఖ జిల్లా అధికారి వి. పెద్దిబాబు, మత్స్య శాఖ ఎఫ్‌డిఒ పి. అలేఖ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ఐక్యమత్యంగా ఉండడమే యూనియన్ కు బలం..!

- ఎపియుడబ్ల్యుజె ఆవిర్భావ దినోత్సవంలో చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, తెలంగాణ ముచ్చట్లు : పాత్రికేయలంతా కలిసికట్టుగా ఐక్యమంతంగా ఉండటమే యూనియన్ కు ప్రధాన బలమని చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. (ఏపీయూడబ్ల్యూజే ) ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 67వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిత్తూరు కలెక్టర్ ఛాంబర్ లో ఎపియుడబ్ల్యుజె ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో .. జిల్లా కన్వీనర్ ఎం.లోక నాథన్, చిత్తూరు ప్రెస్ క్లబ్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో పాత్రికేయుల సమక్షంలో కలెక్టర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర ఉన్న ఎపియుడబ్ల్యుజె నాయకుల పోరాటాలు మరిచిపోలేని ఉన్నారు చిత్తూరు జిల్లాలో పాత్రికేయుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పాత్రికేయులకు ఎలాంటి సమస్యలు వచ్చినా అందుబాటులో ఉండి వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ప్రెస్ క్లబ్ కార్యదర్శి అశోక్ కుమార్, ఉపాధ్యక్షుడు మహేష్, సంయుక్త కార్యదర్శి షకీల్, కోశాధికారి పవన్, సీనియర్ జర్నలిస్టులు వీర రాఘవులు నాయుడు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లో చోరీకి పాల్పడిన అంతరాష్ట్ర దొంగను అరెస్ట్ చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు



ఒంగోలుబ్యూరో తెలంగాణ ముచ్చట్లు : ఒంగోలు పట్టణంలోని కమ్మ పాలెం నందు గల కాకతీయ నగర్ చెందిన గుమ్మడి నాగార్జున రావు అను అతను తన బంధువులు యొక్క వివాహ ఫంక్షన్ నిమిత్తం తేదీ 09.08.2024 రాత్రి సుమారు 8.30 గంటలకు ఒంగోలు పట్టణంలోని బచ్చల బాలయ్య కళ్యాణ మండపంనకు తన కుటుంబ సభ్యులతో హాజరై తిరిగి తేదీ 10.08.24 న 02.15 గంటలకు ఇంటికి వచ్చి చూడగా, ముద్దాయి ఆ ఇంటి తలుపులు పగలగొట్టి, ఆ ఇంటిలోని బీరువా మరియు కప్ బోర్డ్ లలో వున్న సుమారు 50 సవర్ల వివిద రకాల బంగారు ఆభరణములు,రూ.1,80,000/- నగదు మరియు 8221 దొంగలించుకుని పోయినాడు. దొంగలించిన మొత్తం సొమ్ము విలువ సుమారు 40 లక్షల రూపాయలు.

# వికసిత్ ఆంధ్ర 2047 కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలి

- జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, తెలంగాణ ముచ్చట్లు : వికసిత్ ఆంధ్ర ఏ 2047 కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో వికసిత్ ఆంధ్ర ఏ 2047పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులంతా వారి శాఖల పరిధిలో మూడు స్థాయిల్లో ప్రణాళికలు తయారు చేయాలని, అందులో 100 రోజుల కార్యచరణ ప్రణాళిక, ఒక సంవత్సరం ప్రణాళిక, వికసిత్ ఆంధ్ర ఏ 2047 కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఈరోజులోపు ఒక సంవత్సరం ప్రణాళికను అన్ని శాఖల అధికారులు అందించాలన్నారు. మూడు రకాల ప్రణాళికలు తయారు చేసేందుకు జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ చూపించాలని ఆదేశించారు. వికసిత్ ఆంధ్ర ఏ 2047కు సంబంధించి ఐదు మంది జిల్లా అధికారులు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి వెళ్లి రావడం జరిగిందని, వారిచ్చే సూచనలను పాటించి జిల్లాలో వికసిత్ ఆంధ్ర ఏ 2047 కార్యచరణ ప్రణాళికను తయారు చేయాలన్నారు. 124 శాఖల జిల్లా అధికారులంతా వారికి సంబంధించి కేటాయించిన జాబ్ రోల్ ను అందరూ చదవాలని, అధికారులు వారు ఏమేం చేయాలనే దానిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా అధికారులు వారి కార్యాలయాన్ని నియంత్రణలో ఉంచుకోవాలని, ప్రతిరోజు పని చేసేందుకు వచ్చే సమయంలో ఉత్తేజకరంగా రావాలని, మనకున్న స్థాయి నుంచి ప్రజలకు ఎంతో మేలు చేసే అవకాశం ఉంటుందని, మనందరి చేతుల్లో ఎంతో బాధ్యత ఉందని, ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. అందరూ వారి పనిని స్వతంత్రంగా చేయాలని, వికసిత్ ఆంధ్ర ఏ 2047 కి సంబంధించి జిల్లాలో ఆయా శాఖల పరిధిలో ఏం చేయొచ్చు అనే దానిపై వెంటనే సన్నద్ధత పూర్తి చేయాలన్నారు. వచ్చే 24 గంటల్లోగా జిల్లా అధికారులంతా ఈ ఆఫీస్ లోనే ఫైల్స్ పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. %×రూ% 9001:2015 సర్టిఫికేట్ ను చేయించేందుకు ఈనెలాఖరువరకు సమయం ఇవ్వడం జరిగిందని, అంతలోపు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సర్టిఫికెట్ చేయించాలని ఆదేశించారు. జిల్లా అధికారులంతా ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయంలో ఉండాలన్నారు. వచ్చే మంగళవారం కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం అధికారులు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి, డీపీఓ ప్రభాకర్ రావు, డిటిసి వీర్రాజు, సిపిఓ అశోక్ కుమార్, డీఆర్డీఏ పిడి ఓబులమ్మ, డిసీఓ మురళీకృష్ణ, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, పీఆర్ ఎస్‌ఈ ప్రసాద్, ఆర్.అండ్.బి ఎస్ఈ ప్రసాద్, డిఎంహెచ్‌ఓ డా.ఈబి.దేవి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డిఈఓ వరలక్ష్మి, పశు సంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, డిఎస్‌ఓ శోభారాణి, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆదోని, ఎస్డిసి ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# కృష్ణాజిల్లాకు సంబంధించి "2047 నాటికి వికసిత్ ఆంధ్ర ప్రదేశ్" భవిష్య ప్రణాళిక (విజన్ డాక్యుమెంట్) సిద్ధం చేయాలి





మచిలీపట్నం, తెలంగాణ ముచ్చట్లు : కృష్ణాజిల్లాకు సంబంధించి "2047 నాటికి వికసిత్ ఆంధ్ర ప్రదేశ్" భవిష్య ప్రణాళిక (విజన్ డాక్యుమెంట్) సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. 2047 నాటికి వికసిత్ ఆంధ్ర ప్రదేశ్" భవిష్య ప్రణాళిక సిద్ధం చేయడానికి శనివారం కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులకు కార్యశాల నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యశాలలో పాల్గొని మాట్లాడుతూ వికసిత్ భారత్ భారత్ఏ2047కి అనుగుణంగా "2047 నాటికి వికసిత్ ఆంధ్రప్రదేశ్" కింద రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తోందన్నారు. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ఏటా 15% వృద్ధిని సాధించే లక్ష్యంతో రాష్ట్రానికి సంబంధించిన ముసాయిదా విజన్ డాక్యుమెంట్ ఖరారు దశలో ఉందన్నారు. 2024 అక్టోబరు 2న భారత ప్రధానమంత్రి ఈ పత్రాన్ని విడుదల చేస్తారని కలెక్టర్ తెలిపారు. వృద్ధి రేటు లక్ష్యాలు సాధించడానికి జిల్లా/మండల స్థాయిలో ఆర్థిక మరియు సామాజిక ప్రణాళికలు అవసరమన్నారు. దీని కోసం రాబోయే 5 సంవత్సరాలకు (2024-29) బలాలు, సంభావ్య ప్రాంతాలు, వృద్ధి ఇంజిన్‌లు మరియు అభివృద్ధి చెందుతున్న రంగాలను స్పష్టంగా గుర్తిస్తూ ఒక దృక్కోణ జిల్లాప్రణాళికను కలిగి ఉండాలన్నారు. 2024-29నాటికిఏటా 15% వృద్ధిరేటు సాధించాలనే ప్రాథమిక లక్ష్యంతో ప్రతి జిల్లా ఇలాంటి విజన్ ప్లాన్‌లను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా విభాగం నీతి ఆయోగ్ మద్దతుతో ఈ పత్రాన్ని సిద్ధం చేస్తోందన్నారు. ఇదే తరహాలో జిల్లా స్థాయిలో జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలన్నారు. ఇప్పటికే గుజరాత్‌రాష్ట్రం ఈడాక్యుమెంట్ రూపొందించిందని, దీనిని నమూనాగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే ఐదేళ్లలో 50 శాతం స్థూల విలువ జోడింపు సాధించే లక్ష్యంతో క్రింది స్థాయిలో నిజంగా ఏమి చేయగలమో, ఏమి చేస్తే జీవీఏ పెరుగుతుందో వాస్తవ ప్రణాళిక రూపొందించాలన్నారు. తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచగలిగితే మనం విజయవంతం అవుతామన్నారు. ఉదాహరణకు మనకు కాలువలు డ్రైన్లలో రైతులకు ఇబ్బంది కరంగా మారిన గుర్రపు డెక్క ను వినియోగించి క్లాత్ తయారు చేసే వీలుందని తెలిసిందని, తద్వారా ఇరిగేషన్ శాఖకు ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు. పర్యాటక, పారిశ్రామిక రంగాలను మరింత అభివృద్ధి చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు మెండుగా లభించి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని, ఈ విధంగా పరిశోధనాత్మక ఆలోచనలతో వివిధ శాఖలలో అందుబాటులో ఉన్న వనరులతో వృద్ధి సాధించేందుకు ఈ డాక్యుమెంట్ రూపొందించాలని కలెక్టర్ జిల్లా అధికారులకు సూచించారు. ఈ కార్యశాలలో వివరించే విషయాలు సరిగ్గా అర్థం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నియోజకవర్గ/ మండల స్థాయిల్లో కూడా కార్యశాలలు నిర్వహించుటకు షెడ్యూలు రూపొందించినట్లు, నియోజకవర్గ స్థాయి కార్యాశాలల్లో తప్పకుండా పాల్గొంటానని తెలిపారు. తొలుత సిపిఓ జి. గణేష్ కృష్ణ, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ డాక్యుమెంట్ సిద్ధం చేయడంలో విధి విధానాలు, నమూనా టెంప్లెట్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో ఆనంద్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, డీఎస్ఓ వి పార్వతి, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కటారి రామ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా అన్నా క్యాంటీన్ లో టిఫిన్ మరియు భోజనాలు పంపిణీ






గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో (ఉక్కు కఠారి ) మాజీ శాసనసభ్యులు కీ. శే.కఠారి సత్యనారాయణ రావు కుమారుడు కఠారి రామ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా గుడివాడలోని స్థానిక అన్నా క్యాంటీన్ లో టిఫిన్ మరియు భోజనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వసంతవాడ పెద్ద దుర్గారావు, వీర్ల వెంకటేశ్వరావు వేల్పుల నాగబాబు, లోయ శివాజీ, సయ్యద్ జబీన్ గారు విచ్చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించగా ఈ కార్యక్రమం పాల్గొన్నవారు సయ్యద్ గఫార్, యలమర్తి కృష్ణారావు గారు బొగ్గరపు తిరుపతయ్య, మాకుల సత్యం, కొలుసు వెంకట కృష్ణారావు, పెద్దిపోయిన వెంకటేశ్వరరావు, మెరుగుమాల ప్రసాద్ జాజుల తాతారావు, కంతేటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో విద్యార్థులకు రెండు వాటర్ ట్యాంక్ లు మొక్కలను ఉచితంగా అందజేత





యలమర్రు, తెలంగాణ ముచ్చట్లు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (సోషల్) గా పనిచేస్తూ రిటైర్మెంట్ అయిన సూరపనేని లక్ష్మీకుమారి సేవా దృక్పథంతో దాతృత్వంతో విద్యార్థులకు మంచినీటి సరఫరా నిమిత్తం 1000 లీటర్లుసామర్థ్యం గల రెండువాటర్ ట్యాంకులు (25వేల రూపాయలు విలువగలవి) పర్యావరణ పరిరక్షణ కోసం పాఠశాలలో మొక్కలు నాటుటకు 7వేల రూపాయలు విలువగల మొక్కలను ఉచితంగా అందజేశారని అదేవిధంగా స్కూల్ అసిస్టెంట్( పిఎస్) గా పని చేస్తూ ఇటీవల వేరే పాఠశాలకు బదిలీగా వెళ్లిన బెజవాడ నాగమల్లేశ్వరరావు పాఠశాలకు సేవా దృక్పథంతో 14 వేల రూపాయల విలువగల మైక్ సెట్ ను అందజేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు రావెళ్ల వరుణకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.పద్మావతి ఎస్.కరుణ కుమార్ పి.సత్యనారాయణ వి.సాంబశివరావు పిఎస్. సోమేశ్వరరావు పి. అంబేద్కర్ డి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుల మతాలకతీతం తండ్రి ప్రేమ





ముదినేపల్లి, తెలంగాణ ముచ్చట్లు : ముదినేపల్లిలో హిందు కులంలో పుట్టి హిందువులైన సాక్షి బాబూజీ దంపతులు ఒక్కటిగా తమ వంతు సేవ చేయాలనే ఆశయముతో ముస్లిం 2నెలల చిన్నారి షేక్ హసీనానీ పెంచి చదివించి ఉద్యోగస్తురాలిగా తీర్చిదిద్దిన సాక్షి బాబూజీని,షేక్ హసినాలను ఏలూరు జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు వెంకట కృష్ణారావు,జనసేన నాయకులు నానాజీ,ముదినేపల్లి మండల బిజెపి అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి బిజెపి పార్టీ కైకలూరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బీ.బీ.వీ. నరసింహారావు, బి.రామకృష్ణ లు అభినందనలు తెలిపి దుశ్శాలువాలతో సన్మానించారు. బి. జె.పి పార్టీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ జనసేన నాయకులు నానాజీలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తమ తమ సందేశాన్నిస్తూ సాక్షి బాబూజీ దంపతులు కి ఒక పాప,ఒక బాబులకు జన్మనిచ్చి చేతిపని చేస్తూ జీవిస్తున్న వారికి పేద ముస్లిము కులానికి చెందిన వారి పాప షేక్ హసినాను దత్తతగా తీసుకొని, విద్యాబుద్దులు చెప్పించగా మంచి మార్కులతో ఉన్నత చదువులు కై ఫ్రీ సీట్ శ్రీకాకుళం లోగల ఐ.ఐ.ఐ.టీ. లో సి.ఈ.సి.చదివి క్యాపస్ సెలక్షన్‌లోయాక్సెంచర్ సాఫ్ట్వేర్ కంపెనీలో నెలకి 50,000 వేలరూపాయలు ఉద్యోగ పదోన్నతిని పొందినందుకు గాను కులమతాలు ఈ దేహానికే గాని మనస్సుకి కాదని తెలియచేసారని నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని అన్ని కుల మతాలు వాళ్లు కూడా సోదర సోదరీ భావంతో మెలగాలని సందేశాన్ని ఇచ్చారు. సాక్షి బాబూజీ, షేక్ హసీనాలుని సన్మానించటం ఆనందముగా ఉందని తెలియచేసారు.

# కైకలూరులో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కైకలూరు, తెలంగాణ ముచ్చట్లు : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) 67వఆవిర్భావ దినోత్సవ వేడుకలు కైకలూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ నందు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కోశాధికారి, కైకలూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏ.వి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఏపీయూడబ్ల్యూజే యూనియన్ జెండాను ఎగురవేశారు. అనంతరం కైకలూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు రొట్టెలు,పండ్లు పాత్రికేయుల చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు,ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేసే రంగమే మీడియా రంగమన్నారు. సమాజంలో మీడియా రంగానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. చెడుపై యుద్ధం చేస్తూ మంచిని బ్రతికిస్తూ జర్నలిస్టులు ముందుకు సాగాలన్నారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేసే యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అన్నారు. ఏపీయూడబ్ల్యూజే మండల స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు గుర్తింపు పొందిన యూనియన్ గా చెప్పారు. అంతటి పెద్ద యూనియన్ లో సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరు అదృష్టవంతులేనన్నారు. పత్రికా రంగంలో ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా యూనియన్ అండగా నిలుస్తుందన్నారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి విశేష కృషి చేసే యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అన్నారు. కైకలూరు మండల అధ్యక్షులు భాష్యంబోయిన శ్యామలరాజు సభాధ్యక్షత వహించగా జిల్లా జాయింట్ సెక్రటరీ పెద్ది సురేష్, జిల్లా సామ్నా కార్యదర్శి కురెళ్ళ కిషోర్,జిల్లా కార్యవర్గ సభ్యులు అంకెం రాము, సీనియర్ పాత్రికేయులు గొర్తి రాధాకృష్ణ,కసాగాల శ్యామ్ సువర్ణ రాజు, పాల్గొన్నారు.

# జాతీయ పత్రికారంగ ఉద్యమంలో ఏపీయూడబ్ల్యూజే కీలకం

## -ఏలూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజే యూనియన్ సభ్యులు విజయకుమార్



ముదినేపల్లి, తెలంగాణ ముచ్చట్లు : జాతీయ పత్రిక రంగ ఉద్యమంలో ఏపీయూడబ్ల్యూజే కీలక పాత్ర పోషిస్తుందని ఏలూరు జిల్లా యూనియన్ కమిటీ సభ్యులు వనాబత్తిన విజయకుమార్ అన్నారు. ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవాన్ని ముదినేపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు చిలకలపల్లి నాగరాజు జెండా స్తూపం పై జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూనియన్ 1957లో 36 మంది సభ్యులతో ప్రారంభమై రాష్ట్ర విభజన జరిగిన సమయానికి 16400 మందికి పైగా ఐజేయు అనుబంధ రాష్ట్ర సంఘాల్లో అతి పెద్ద యూనియన్ గా గుర్తింపు పొందిందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు సాగిస్తున్న యూనియన్ ఇంకను విజయ పదంలో నడిపించాలని కోరారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సినిమా న్యూస్



## స్టైలిష్ లుక్ లో ఆండ్రియో సంథింగ్ స్పెషల్!



ఆండ్రియో జర్మేనియా ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు. హాట్ ఫోటోలతో సెగలు పుట్టిస్తుంది. ఈ మల్టీ ట్యాలెంటెడ్ గాళ్ చెన్నై సోయగాలందరికంటా యమా స్పీడ్. తనకంటూ ప్రత్యేకమైన ఐడెంటిటినే క్రియేట్ చేసుకుంది. తనదైన మార్క్ ఎలివేషన్స్ తో ఆకర్షించడం అమ్మడి ప్రత్యేకత. బికినీ అయినా, టూపీసులైనా..ఫుల్ సైడ్ అయినా సెగలు పుట్టించాల్సిందే. తాజాగా అమ్మడు అందుకు భిన్నమైన దుస్తుల్లో ఆకర్షించే కొత్త ప్రయత్నం చేసింది. ఇదిగో ఇక్కడిలా గ్రీన్ కలర్ కోట్ లో సొగసరి ఒదిగిన వైనం ఎంతో ఆకర్షణీయం. శరీరాన్ని డిజైనర్ ఆభరణాలతో మరింత అందంగా అలంకరించింది. మెడలో ధరించిన వివిధ రకాల యాక్సరీస్ అమ్మడికి కొత్త లుక్ ని తీసుకొ చ్చాయి. చేతికి వేసిన గాజులు సైతం అంతే మోడ్రన్ గా కనిపిస్తున్నాయి. వేలికి ధరించిన ఉంగరం సైతం సంథింగ్ స్పెషల్ గా హైలైట్ అవుతుంది. డిజైన్ అంతా చాలా ఓల్డ్ గా కనిపిస్తుంది. గిరిజన తెగ ధరించే డిజైన్స్ లా హైలైట్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతుంది. ఆండ్రియోని ఆ డిజైన్స్ లో చూసి ఒక్క క్షణం పాటు స్టన్ అవ్వడం ఖాయం. ఆమె ఆండ్రియోనా? విదేశీ మోడలా? అన్న సందేహం కలుగుతుంది. అమ్మడి ఫేస్ లో సైతం కొన్ని రకాల మార్పులొచ్చాయి. మునుపటి కంటే రూప లావణ్యంలో కొంత మార్పు కనిపిస్తుంది. ఇక కోలీవుడ్ లో ఆండ్రియో జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎంత మంది భామలొచ్చినా పోటీతో సంబంధం లేకుండా కొత్త అవకాశాలు ఉండనే ఉంటున్నాయి. ఆ రకంగా అమ్మడు ఓ బ్రాండ్ గా ముద్ర వేసుకుంది. తన కోసమంటూ కొన్ని పాత్రల్ని దర్శకులే క్రియేట్ చేసేలా ఐడెంటిటీ వేసేసింది. ఈ మధ్య మళ్లీ లైవ్ పెర్ఫార్మెన్స్ లు కూడా మొదలు పెట్టింది. వాటి ద్వారానూ బాగానే సంపాదిస్తుంది.

## సుప్రీత గ్లామర్ డోస్.. ఆ డ్రెస్సుకే అందం వచ్చేలా..



తెలుగు చిత్ర పరిశ్రమలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న సురేఖా వాణి గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. తల్లి పాత్రలు, అత్త క్యారెక్టర్లు, సహాయ నటిగా ఆమె ఎంతో మంది మనసుల్లో నిలిచిపోయారు. ముఖ్యంగా బ్రహ్మానందం వంటి స్టార్ కమెడియన్స్ పక్కన నటిస్తూ ఆమె ప్రత్యేకమైన గుర్తింపును సాధించుకున్నారు. కేవలం సినిమాల్లో మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో కూడా సురేఖా వాణి తన గ్లామర్ తో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఆమె కూతురు సుప్రీత కూడా ప్రస్తుతం మంచి క్రేజ్‌ను సంపాదించుకుంది. సుప్రీత తన తల్లి సురేఖా వాణితో కలిసి అప్పుడప్పుడు కొన్ని ఫొటోలు పోస్ట్ చేస్తూ ఉంటారు. వీళ్లిద్దరూ ఎప్పుడూ పక్క పక్కన కనిపిస్తుంటే, అక్కాచెల్లెళ్ల లా కనిపిస్తారు, తల్లీకూతుళ్లలా అస్సలు కనిపించరు అనేలా నెటిజన్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతుంటారు. సుప్రీతకు ఇప్పటికే సోషల్ మీడియాలో భారీ ఫాలోయింగ్ ఉంది. ప్రతి రోజు ఆమె షేర్ చేసే కొత్త ఫోటోలు యువతరాన్ని ఆకట్టుకుంటున్నాయి. ఇక సుప్రీత సినీ రంగంలోకి అడుగు పెట్టాలని ఎంతో కాలంగా ప్రయత్నాలు చేస్తుండగా, ప్రస్తుతం ఆమె డెబ్యూ సినిమా షూటింగ్ జరుపుకుంటోంది. ఇండస్ట్రీలో ఎంట్రీ ఇవ్వక ముందే సుప్రీత హీరోయిన్లకు మించిన క్రేజ్‌ను సంపాదించుకుంది. ఇక ఆమె రీసెంట్ ఫోటోలు సోషల్ మీడియాలో సెన్సేషన్ అవుతున్నాయి. సుప్రీత మరోసారి మైండ్ బ్లోయింగ్ ఫోటోలను షేర్ చేసింది. లాంగ్ ఫ్రాక్ లో అమ్మడు ఇచ్చిన స్టిల్స్ చాలా స్టైలిష్ గా ఉన్నాయి. లుక్స్ తోనే మాయ చేస్తూ తన అందాన్ని మరింత పెంచుకుంది. సుప్రీత ఫోటోలు చూసిన నెటిజన్లు ఆమెను పర్ఫెక్ట్ హీరోయిన్ మెటీరియల్ అని కొనియాడుతున్నారు. అలాగే ఆమె అందంతో డ్రెస్సుకే అందం వచ్చిందని మరికొందరు అంటున్నారు. ఇక తల్లి సురేఖా వాణి సినీ ఇండస్ట్రీలో ఒక స్ట్రాంగ్ కెరీర్ సెట్ చేసుకున్నట్లే, కూతురు సుప్రీత కూడా తన తొలి సినిమాతో ఎలాంటి మంచి క్రేజ్ అందుకోవాలి అని ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. మరి మొదటి సినిమా ఆమె కెరీర్‌ను ఎలా మార్చుతుందో, ఆమె క్రేజ్‌ను ఇంకెంతగా పెంచుతుందో చూడాలి.

## వైట్ సారీలో కీర్తి.. సూపర్ హాట్ బ్యూటీ!



కీర్తీ సురేష్ ఆన్ స్క్రీన్ పై గ్లామర్ డోస్ పెంచిన సంగతి తెలిసిందే. పాత్ర పరంగా ఎంత వరకూ నటించాలో? అంతవరకూ పూర్తిగా న్యాయం చేస్తుంది. మునుపటిలా మడికట్టుకుని కూర్చుంటే వచ్చే అవకాశాలు రావని మారిందా? దర్శకుల ఒత్తిడి కారణమా? అన్నది పక్కనబెడితే మార్పు తో కొత్త అవకాశాలు బాగానే అందు కుంటుంది. కొంతవరకూ తనలో ఛేంజోవర్ ప్రొఫెషనల్ గా కలిసొచ్చింది. కానీ ఆఫ్ ది స్క్రీన్ మాత్రం అమ్మడు రూల్స్ ఎక్కడా బ్రేక్ చేయడం లేదు. ఫరిది దాటి గ్లామర్ షో చేస్తున్నట్లు ఇంతవరకూ ఎక్కడా దొరకలేదు. నెట్టింట షేర్ చేసే ఫోటోల్లో తన కట్టుబాట్లను మాత్రం తూచ తప్పకుండా పాటిస్తూనే ఉంది. అందాలు కనిపించే డ్రెస్ లకంటే డ్రెస్ తోనే అందం తీసుకొచ్చే పాలసీతో ముందుకెళ్తుంది. ఆఫ్ ది స్క్రీన్ లో స్కిన్ షో...క్లీవేజ్ షో వంటి వాటికి తొలి నుంచి దూరంగానే ఉంది. ఇప్పటికీ అదే కండీషన్ తో ముందుకెళ్తోంది.

## ఆ 'కళాఖండం' సృష్టికర్త ఆలీనే



ఇండిపెండెన్స్ డే వీకెండ్లో మంచి అంచనాల మధ్య రిలీజైన చిత్రాల్లో డబుల్ ఇస్మార్ట్ ఒకటి. ఐదేళ్ల కిందట సూపర్ హిట్ అయిన 'ఇస్మార్ట్ శంకర్'కు ఇది సీక్వెల్ అన్న సంగతి తెలిసిందే. ఐతే ఈ చిత్రం అంచనాలను పూర్తి స్థాయిలో అందుకోలేకపోయింది. సినిమాలో కొన్ని మెరుపులున్నాయి. మాస్ ప్రేక్షకులను అలరించే ఎపిసోడ్స్ కొన్ని పడ్డాయి. రామ్ ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్.. పాటల వరకు ఓకే అనిపించింది. కానీ కథ అనుకున్నంత రసవత్తరంగా లేకపోవడం, హై మూమెంట్స్ కనిపించకపోవడం ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. 'ఇస్మార్ట్ శంకర్'తో పోలిస్తే ఈ సినిమాకు ఆకర్షణ పెంచడానికి దర్శకుడు పూరి జగన్నాథ్ కొన్ని ఆకర్షణలు జోడించాడు. సినిమా స్థాయి పెంచాలని చూశాడు. అందులో భాగంగానే విలన్ పాత్రకు బాలీవుడ్ సీనియర్ నటుడు సంజయ్ దత్‌ను తీసుకున్నాడు. అలాగే ఆలీతో కామెడీ ట్రాక్ చేయించాడు. కానీ ఈ అడిషన్స్ పెద్దగా ఫలితాన్నివ్వలేదు. విలన్ పాత్ర సాధారణంగా అనిపించింది. ఇక ఆలీ ట్రాక్ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. ఒకప్పుడు పూరి సినిమాల్లో కథతో సంబంధం లేకుండా సెపరేట్‌గా ఆలీతో కామెడీ ట్రాక్స్ ఉండేవి. ఇడియట్, అమ్మ నాన్న ఓ తమిళ అమ్మాయి, పోకిరి, దేశముదురు, చిరుత.. లాంటి చిత్రాలకు ఆలీ కామెడీ ట్రాక్ ఎంత ప్లస్ అయిందో తెలిసిందే.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**

**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com